## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలి



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

పాపన్నపేట, డిసెంబర్ 12: ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. గురువారం మండలంలోని పొడ్చన్‌పల్లి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. గైర్హాజరైన ఉద్యోగులపై సంబంధిత జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని ఫోన్‌లో ఆరా తీశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను యూసూప్‌పేటలో సర్వేయర్లు యాప్ ద్వారా నిర్వహిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాలని, యాప్‌లో ఏమైనా సమస్యలు ఏర్పడితే, సంబంధిత అధికారిని సంప్రదించి, సమస్యలను నివృత్తి చేసుకోవాలని, ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సతీశ్, ఆర్ఐ నాగారాజ్, పంచాయత్ అధికారి శ్రీధర్ ఉన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు



ధర్మాసాగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

కౌడిపల్లి, డిసెంబర్ 12: మండలంలోని ధర్మాసాగర్ గ్రామంలో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్వేను అడ్డుకున్నారు. పంచాయతీ సెక్రెటరీ నరహరి, కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్వేకు రావడంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ నాయకులు సంతోష్‌గౌడ్, వంజరి వీరయ్య, వంజరి భూమయ్య, వండ్ల బ్రహ్మం, శాగ లచ్చయ్య, మాజీ సర్పంచ్ ఆశమ్మ, నవీన్, గ్రామస్తులతో కలిసి అధికారులను అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకులతో వచ్చి సర్వే చేయడంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వేను పారదర్శకం గా నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న బోరు లారీ



రామాయంపేట జాతీయ రహదారిలో ప్రమాదానికి గురైన రాజధాని బస్సు

రామాయంపేట, డిసెంబర్ 12: ఆర్టీసీ రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సును బోరు లారీ ఢీకొన్న ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు వెళ్తున్నది. మా గర్గమధ్యలోని రామాయంపేట జాతీయ రహదారి వద్ద ఎక్స్‌ప్రెస్‌ను బోరులారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక భాగం దెబ్బతిన్నది. దీంతో ముగ్గురు ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్సులో రామాయాంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, డిసెంబర్ 12: నర్సాపూర్ కోర్టులో ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత పేర్కొన్నారు. గురువారం కోర్టులో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పోలీస్, ఎక్సైజ్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్టు


రామాయంపేట, డిసెంబర్ 12: అక్రమంగా గంజాయిని తరలిస్తున్న కారును అక్టోబర్ 19న వదిలేసి వెళ్లిన నిదితుడిని పట్టుకున్నట్లు సీఐ వెంకటరాజగౌడ్ తెలిపారు. గురువారం సీఐ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అక్రమంగా ఎండు గంజాయిని సరఫరా చేస్తుండగా రామాయంపేట శివారులో డివైడర్‌కు కారు ఢీకొట్టింది. దీంతో కారును వదిలేసి పారిపోయిన నిందితుడిని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలో పట్టుకున్నారు. యూపీకి చెందిన ముగ్గురు వ్యక్తులు కొన్ని రోజులుగా అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. కారు పల్టీకొట్టి తీవ్రగాయాలు కావడంతో అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. నిందితులలో అమిత్ కుమార్‌ను పట్టుకున్నట్లు తెలిపారు.

## ఉమాకేదారేశ్వర క్షేత్రంలో మాధవానంద స్వామి పూజలు




పాపన్నపేట, డిసెంబర్ 12: నాగుసాన్‌పల్లి ఉమా కేదారేశ్వర క్షేత్రంలో మాధవానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్‌సుందర్‌శర్మ, రామ్ శర్మ, రవీందర్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నిజాంపేటలో...

నిజాంపేట, డిసెంబర్ 12: నిజాంపేటకు చెందిన ఆగవ్వ కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురైంది. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నది. ఈ మేరకు మంజూరైన రూ.60 వేల చెక్కును గురువారం మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ నాయకులు పంజా మహేందర్, నసీరొద్దీన్, రాజిరెడ్డి, బాగులు ఉన్నారు.



రామాయంపేటలో..

**రామాయంపేటలో..**

రామాయంపేట, డిసెంబర్ 12: రామాయంపేటలోని ఆరో వార్డుకు చెందిన సౌమ్య నవీన్ కుటుంబీకులకు రూ.42 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్, ఇమ్రాన్ ఖాన్ ఉన్నారు.

# క్రీడలతో మానసిక ఒత్తిళ్లు దూరం

- చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేత



నర్సాపూర్: విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



కౌడిపల్లిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, డిసెంబర్ 12: క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేయవచ్చని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. గురువారం నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 ఆటల ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామాల్లోని యువకులకు అవగాహన కల్పించి ఎక్కువ మంది క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మధులత, ఎంపీవో వైద్య శ్రీనివాస్, ఎంఈవో తారాసింగ్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయికి గురుకుల విద్యార్థులు**

నర్సాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఓపెన్ కేటగిరీలో ఖోఖో బాలురు, ఖోఖో బాలికలు మొదటి స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

**కౌడిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో..**

కౌడిపల్లి, డిసెంబర్ 12: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి దోహదపడుతాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు ఉత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం కేసీఆర్ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసి, యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలితీశారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, డీఎల్‌పీవో సాయిబాబా, ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంఈవో బాల్‌రాజు పాల్గొన్నారు.



జిల్లా స్థాయికి ఎంపికైన నర్సాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు

**వెల్దుర్తిలో..**

వెల్దుర్తి, డిసెంబర్ 12: వెల్దుర్తి, మాసాయిపేటలో మూడు రోజుల పాటు జరిగిన మండల స్థాయి క్రీడాపోటీల్లో గెలుపొందిన జట్లకు ఎంపీడీవో ఉమాదేవి, మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, ఎంఈవో లీలావతి బహుమతులు అందజేశారు.

**రామాయంపేటలో**

రామాయంపేట, డిసెంబర్ 12: అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ దేవేందర్, తహసీల్దార్ రజనీకుమారి, ఎస్సై బాలరాజు బహుమతులు అందజేశారు.

**చిన్నశంకరంపేటలో..**

చిన్నశంకరంపేట, డిసెంబర్ 12: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఎంపీడీవో దామోదర్ సూచించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి తహసీల్దార్ మన్నన్, ఎంఈవో కృష్ణవేణి ప్రశంసా పత్రాలు అందజేశారు.

**పెద్దశంకరంపేటలో..**

పెద్దశంకరంపేట, డిసెంబర్ 12: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీవో రఫీకున్నీసా, తహసీల్దార్ గ్రేసీబాయి అన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పోటీలలో బాలుర, బాలికల విభాగాల్లో మండల స్థాయి బహుమతులను ఎంఈవో వెంకటేశం, ఎస్ఐ శంకర్ అందజేశారు.

**పాపన్నపేటలో..**

పాపన్నపేట, డిసెంబర్ 12: గెలుపోటములు సహజమని ఓడినవారు మళ్లీ గెలవడానికి కృషి చేయాలని పాపన్నపేట హెచ్ఎం మహేశ్వర్ సూచించారు. పీడీలు నరేశ్‌కుమార్ రమేశ్, మహిపాల్, రాజేందర్, ప్రభాకర్ రూపెందర్, రేణుక తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 2ను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలో 16 కేంద్రాల్లో 5855 మంది అభ్యర్థులు
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అదనపు కలెక్టర్ నగేశ్




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ): జిల్లాలో గ్రూప్ -2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేశ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఆర్‌వో భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ హుస్సేన్‌తో కలిసి గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 783 గ్రూప్-2 పోస్టులకు నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15న ఉదయం 10 నుంచి 12:30 గంటల వరకు పేపర్ -1 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి 5:30 గంటల వరకు పేపర్ -2 పరీక్ష, 16న ఉదయం 10 నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి 5:30 గంటల వరకు పేపర్ -4 పరీక్ష జరగనున్నదని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులు 16 కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. ఏఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరీక్ష సమయానికి బీఎన్ఎస్-160 (భారతీయ న్యాయ సమితి) సెక్షన్ అమల్లో ఉంటుందని, పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నారు.

## మెదక్‌ను అగ్రగామిగా నిలుపుతాం

- మెదక్ చర్చి అభివృద్ధికి రూ.29.18 కోట్లు మంజూరు
- అటవీశాఖ అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు



అక్కన్నపేట గ్రామంలోని అటవీ శాఖ అర్బన్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ): మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రోహిత్‌రావు తెలిపారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో భాగంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో అంబులెన్స్ ప్రారంభించారు. మెదక్‌లోని అవుసులపల్లిలో జిల్లా అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో జోజి పాల్గొన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.29.18 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చర్చి ప్రాంగణంలో డార్మిటరీ నిర్మాణానికి రూ.18 కోట్లు, షెడ్ నిర్మాణానికి రూ.4.50 కోట్లు, ట్యాంకు నిర్మాణానికి రూ.1.5 కోట్లు, జీసస్ విగ్రహం ఏర్పాటుకు రూ.45 లక్షలు, చర్చి మెయిన్ గేట్ నుంచి ఎంట్రన్స్ వరకు డబుల్ ఆర్మ్ సెంట్రల్ లైట్స్ కోసం రూ. 18.50 లక్షలు, చర్చి కాంపౌండ్ వద్ద ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.55 కోట్లు, చర్చిలో వసతి గృహాల నిర్మాణానికి రూ.2 కోట్లు ంజూరయ్యాయన్నారు.

**రామాయంపేటలో**

రామాయంపేట, డిసెంబర్ 12: అటవీశాఖ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే రోహిత్‌రావు పేర్కొన్నారు. గురువారం అక్కన్నపేట గ్రామంలో అర్బన్ పార్కును ప్రారంభించారు. అర్బన్ పార్కుకు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో జ్యోధి, రామాయంపేట అటవీశాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్, లక్ష్మణ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, రమేశ్‌రెడ్డి ఉన్నారు.

### ధర్మాగ్రహ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నిజాంపేట, డిసెంబర్ 12: నిజాంపేటలోని ఉన్నత పాఠశాలలో తపస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుకన్య తపస్ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ పీఆర్సీ, పెండింగ్‌లోని డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్మాగ్రహ దీక్షకు హాజరుకావాలన్నారు. మండల అధ్యక్షుడు ఉమ్లానాయక్, ఇన్‌చార్జి హెచ్ఎం మహేందర్, సంఘం నాయకులు రవీందర్‌రెడ్డి, అర్జున్, అలీ, వెంకటస్వామి, సుచరితారాణి ఉన్నారు.

### ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

పాపన్నపేట ,డిసెంబర్12: పాపన్నపేటలో అయ్యప్ప ఆలయ 4వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి కృష్ణ ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. అయ్యప్ప పడి పూజ చేశారు.

### సెల్‌ఫోన్ అందజేత

చిన్నశంకరంపేట, డిసెంబర్ 12: మడూర్ గ్రామానికి చెందిన సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి ఎస్సై నారాయణ గురువారం అందజేశారు. సీఈఆర్‌లో దరఖాస్తు చేసుకోగా సెల్‌ఫోన్‌ను పోలీసులు రికవరీ చేసి, బాధితుడికి అందజేశారు.

### బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన

చిన్నశంకరంపేట, డిసెంబర్ 12: ఒకేషనల్ కోర్సు చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాంకు లావాదేవీలపై గురువారం అవగాహన కల్పించారు. ఎస్‌బీఐ, యూనియన్, డీసీసీబీలను సందర్శించి బ్యాంకు లావాదేవీలపై ప్రిన్సిపాల్ శశిధర్, మేనేజర్లు వివరాలను తెలిపారు.

## గురుకులాన్ని సందర్శించిన ప్యానల్ కమిటీ



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కమిటీ బృందం సభ్యులు

రామాయంపేట, డిసెంబర్ 12: రామాయంపేటలోని గురుకుల పాఠశాల, కళాశాలలో బోధనా తీరును ఎంఈవో ఆధ్వర్యంలో మండల స్థాయి ప్యానల్ కమిటీ బృందం గురువారం సందర్శించింది. అనంతరం టీచర్లతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలిచ్చారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సభ్యులు హేమలత, రాజశ్రీ నరసింహ్మా, రమేశ్, ఆశయ్య, గోపాల్, సుదర్శన్, వెంకటస్వామి ఉన్నారు.

## స్కూల్‌లో భద్రతపై విద్యార్థులకు అవగాహన



కుకునూర్ ఉన్నత పాఠశాలలో భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం

వెల్దుర్తి, డిసెంబర్ 12: పాఠశాలల్లో ఆకస్మాత్తుగా సంభవించే విపత్తులను ఎదుర్కోవడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్డీఆర్ఎఫ్ బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూకంపాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వచ్చినప్పుడు తమను తాము కాపాడుకోవడంతో పాటు ఇతరులను ఎలా రక్షించాలి, ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు గౌతంకుమార్, గౌరవ్‌యాదవ్, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు రాజకీయ నాయకులు సహకరించాలి

చిన్నశంకరంపేట, డిసెంబర్ 12: గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ నాయకులు సహకరించాలని ఎంపీడీవో దామోదర్ కోరారు. గురువారం చిన్న శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్‌లో వివరాలను విడుదల చేశామని, సూచనలు, సలహాలు ఉంటే తమకు అందించాలని కోరారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

శివ్వంపేట, డిసెంబర్ 12: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోమారం గ్రామానికి చెందిన బొల్లారం పోచయ్య తన భార్యను ఈ నెల 10న నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాడు. అదే రోజు రాత్రి గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని 8తులాల వెండి, పావుతులం బంగారు మాటీలు, రూ.30 వేల నగదు చోరీ చేశారు. 12న ఉదయం పక్కింటి వారు చూసి పోచయ్యకు ఫోన్ చేసి డోర్‌తాళం పగలగొట్టి ఉన్నదని చెప్పగా బాధితులు ఇంటికి వచ్చి చూసేసరికి వస్తువులన్నీ చిందరవందరగా ఉన్నాయి. బాధితుడు బొల్లారం పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### పీఆర్టీయూ జిల్లా మహిళా ప్రతినిధిగా ప్రమోదిని



మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 12: పీఆర్టీయూ జిల్లా మహిళా ప్రతినిధిగా ప్రమోదిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో మహిళా ప్రతినిధిగా నియమించిన కృష్ణకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్‌గా సాయిలు



మెదక్, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్‌గా జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలు ఉద్యోగోన్నతి పొందారు. కలెక్టర్ రాహుల్ రాజ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఖజానాశాఖ నూతన ఇన్‌చార్జిగా సత్య సోమేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

### టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



కె.రవి, అధ్యక్షుడు

నర్సాపూర్, డిసెంబర్ 12: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పద్మారావు ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాస్‌రావు, కిరణ్‌కుమార్, డాక్టర్ చక్రుసింగ్, శివకుమా ర్ వ్యవహరించారు. మండల అధ్యక్షుడిగా కె.రవి, ఉపాధ్యక్షులు అగ్రాషాహీన్ డాకి యా, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రమేశ్‌రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ అప్పల నాయుడు, పత్రిక కన్వీనర్‌గా పెంటయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నాగుల్‌మీరా, శివశంకర్, రాంబాబు పాల్గొన్నారు.

### గర్భకోశ నివారణకు ఉచిత శిబిరాలు

వెల్దుర్తి, డిసెంబర్ 12: పశువుల్లో వచ్చే గర్భకోశ నివారణ చికిత్స (ఫెర్టిలిటీ)ల కోసం గ్రామాల్లో ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించనున్నట్లు పశువైద్యాధికారి రేఖ అన్నారు. గురువారం మండలంలోని మానేపల్లిలో ఉచిత ఫెర్టిలిటీ శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆవులు, గేదెలకు గర్భకోశ నివారణ చికిత్సలతో పాటు చూడి నిర్ధారణ పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

### దత్త జయంతికి మానిక్‌ప్రభు ఆలయం ముస్తాబు

పెద్దశంకరంపేట, డిసెంబర్ 12: దత్త జయంతిని పురస్కరించుకుని పెద్దశంకరంపేటలోని మానిక్ ప్రభు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నది. ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేకువజామున నుంచే స్వామికి అభిషేకాలు, పూజలు చేస్తున్నారు. 14న శనివారం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, దీపారాధన నిర్వహించనున్నారు.



మానిక్ ప్రభు దేవాలయం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-AII

**SCRAP FOR SALE**

★ Tenders are invited from the parties who are granted Registration by Pollution Control Board for lifting the Scrap (Cut Belts, Nitrile Flash, Polyester Cord, Scorched Compound, Damaged Oil Seals, Moulded Rubber Products, MS Plastic Barrels, Plastic Carbouys, Polythene Waste, Oil, MS Scrap, Wood, Kachara Scrap & Other Misc.) on Daily basis. Interested Parties may Contact the undersigned for inspection. Last Date of Submission 19-12-2024. Contact: Manager (Materials), J.K. Fenner (India) Limited, 4&22, IDA, Phase-IV, Patancheru-502 319. Phone: 08455242636, 9908153792.
NT-KMM

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MEGISTEATE OF FIRST CLASS : ZAHEERABAD**
**O.S.NO. 62 OF 2023**

**BETWEEN:**
Vadla Jagadeeshwar & other ...Plaintiffs
AND
The Tahasildar, Nyalkal Mandal
All Concerned & another ...Defendants
To
All Concerned

Please take notice that the above named plaintiffs filed above suit for Declaration of Plaintiffs as legal heir of deceased Father and Mother of the plaintiff. If any person or persons having any objections over the relief clamed in the above suit are, do hereby required to appear in person or through an Advocate before this Hon'ble Court on 22-01-2025 at 10.30 A.M. either any person or through your Pleader and to file your written statement or objections, if any failing which the matter will be decided in your own absence.

//BY ORDER OF COURT//
**P. MADHUSUDAN REDDY,**
Advocate
Flat No. 502, Chandan Tara Residency, D.D. Colony, Amberpet, Hyderabad-500 013, **Ph: 9866415506.**